మహిళ ల భద్రత కోసమే షీ టీమ్స్

• వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు • ఎస్పీ రావుల గిరిధర్

సదస్సులో మాట్లాడుతున్న ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, ఆగస్టు 23 : మహిళల భద్రత కోసమే షీటీమ్స్ పనిచేస్తుందని, మహిళలు, బాలికలపై వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ రావుల గిరిధర్ హెచ్చరించారు. జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలోని విద్యార్థినులకు శుక్రవారం షీటీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలికలు, మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, దాడులు, యాంటీ ర్యాగింగ్, ఆత్మ హత్యలు, సైబర్ క్రైమ్స్, బాలికల అక్రమ రవాణాపై తదితర విషయాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. మహిళలు, విద్యార్థినులకు రక్షణ కల్పించాలనే ధ్యేయంతో షీటీమ్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆపద సమయంలో డయల్ 100, షీటీమ్ వనపర్తి జిల్లా నెంబర్ 6303923211ను సంప్రదించాలని లేదా వాట్సాప్ మెసేజ్ చేయాలని సూచించారు. మీ వివరాలను గోప్యంగా ఉంచి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మహిళలు ఒంటరిగా ఆటోలు, బస్సుల్లో ప్రయాణిస్తున్నప్పుడు అనుమానంగా అనిపిస్తే షీటీమ్ లేదా డయల్ 100కు సంప్రదించాలన్నారు. సైబర్ క్రైమ్‌కు గురైతే తక్షణమే డయల్ 100, 1930నెంబర్లకు సంప్రదించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి షీటీమ్, భరోసా సెంటర్ పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య, ఎస్సైలు జయన్న, రామరాజు, షీటీమ్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ యూనిట్ మంజుల, రూపా, సైబర్ కానిస్టేబుల్ రవీంద్రబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాతో నేరాలు అదుపు

పెద్దమందడి, ఆగస్టు 23: సీసీ కెమెరాల వలన నేరాలను అరికట్టవచ్చని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ యువకుల ఆధ్వర్యంలో ఎస్సై శివకుమార్ సహకారంతో ఏర్పాటు చేసిన 23 సీసీ కెమెరాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోనే మొట్టమొదటి సారిగా 23 సీసీ కెమెరాలను పామిరెడ్డిపల్లిలో ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రతి గ్రామం ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అందుకు యువకులు ముందుకు రావాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన ఎస్సై, గ్రామ యువతకు ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు, కొత్తకోట ఎస్సై రాంబాబు, పెద్దమందడి ఎస్సై శివకుమార్, యువకులు పాల్గొన్నారు.

బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే బండ్ల

బ్రిడ్జి వద్ద వాగు ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

ధరూరు, ఆగస్టు 23 : భారీ వర్షాల కారణంగా నీలహళ్లి వాగు ఉప్పొంగి ప్రవహించడంతో రెండు మండలాల మధ్య ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి శుక్రవారం కేటీదొడ్డి, ధరూరు మండలాల సరిహద్దు గ్రామాలు నీలహళ్లి, పాతపాలెం గ్రామాల మధ్య ఉన్న నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని పరిశీలించారు. వాగు ఉధృతంగా బ్రిడ్జి ఎత్తులో ప్రవహించడంతో ఆరు గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. రైతులు, ప్రయాణికులకు తాత్కాలిక రాకపోకలకు చేయాల్సిన ఏర్పాట్లపై స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి, త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్, వెంకన్ గౌడ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

అమరచింత, ఆగస్టు 23: నేరాల నియంత్రణకు సీసీ కెమెరా ఏర్పాటు ఎంతో అవసరమని ఎస్సై సురేశ్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని చిన్నకడ్మూర్ గ్రామంలో ప్రజలకు సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సై జమీర్ సిబ్బంది సహదేవుడు, పాషా ఉన్నారు.

ఎస్‌జీఎఫ్ మండలస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

మల్దకల్, ఆగస్టు 23 : మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో శుక్రవారం ఎస్‌జీఎఫ్ మండల స్థాయి పాఠశాలల క్రీడలను ఎంఈవో సురేశ్ ప్రారంభించారు.. అండర్ -14, అండర్-17 బాల, బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా డీవైఎస్‌వో ఆనంద్, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ జితేందర్ హాజరయ్యారు. అండర్-17 బాలుర విభాగంలో వాలీబాల్ క్రీడలో ఎల్కూర్ పాఠశాల విద్యార్థులు మొదటిస్థానంలో నిలవగా రెండో స్థానంలో అమరవాయి పాఠశాల నిలిచింది. అండర్-14లో బాలుర విభాగంలో ఎల్కూర్ మొదటి స్థానం, రెండో స్థానంలో మల్దకల్ జట్టు నిలిచింది. కబడ్డీలో అండర్-17లో బిజ్వారం మొదటి, ఎల్కూర్ రెండో స్థానం , అండర్-14లో ఎల్కూర్ మొదటి, మల్దకల్ రెండో స్థానంలో నిలిచింది. ఖోఖో బాలుర అండర్-17లో బిజ్వారం మొదటి, రెండో స్థానంలో అమరవాయి, అండర్-14లో మల్దకల్ మొదటి, ఎల్కూర్ రెండు, ఖోఖో బాలికల అండర్-17 లో బిజ్వారం మొదటి, మల్దకల్ రెండు, అండర్-14 విభాగంలో బిజ్వారం మొదటి , మల్దకల్ పాఠశాల విద్యార్థులు రెండో విజేతలుగా నిలిచారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పీడీలు సుహాసిని, రత్నమాల, రజనీకాంత్, ఆనంద్, అలాగే వివిధ పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **MOHAMMAD ADIL AHMED** S/o **MOHAMMED MAQBOOL AHMED,** R/o H.No.1-1-81/D/4, Mothinagar, Near Mothi Masjid, Mahabubnagar District - 509001, Telangana State, here by declare that I have changed my name from **MOHEMMAD ADIL AHMED** (old name) to **MOHAMMAD ADIL AHMED** S/o **MOHAMMAD MAQBOOL AHMED** (new name).

PLOT FOR SALE

★జడ్చర్ల టౌన్‌లో @ DTCP, RERA అప్రూవ్డ్ వెంచర్‌లో వెంటనే ఇళ్ళు కట్టుకోవడానికి అనువైన ప్లాట్స్, సీసీ రోడ్స్, బ్యాంక్ లోన్‌తో కలవు. 6309977999
NT- 40

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషనేలేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్టో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

డ్రైడే పై ప్రజలకు అవగాహన కల్పించాలి

• వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఖిల్లాఘణపురం, ఆగస్టు 23 : గ్రామాల్లో ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, జ్వరాలు నమోదవుతున్న ప్రాంతాల్లో ఫీవర్ సర్వే పకడ్బందీగా చేయాలని కలెక్టర్ అదర్శ్ సురభి ఆదేశించారు. మండలంలోని సోలీపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. పాత ప్లాస్టిక్ , టైర్లు, సీసాలు తదితర సామాన్లు ఆరుబయట , మిద్దెపై పడేయటంతో వాటిలో వర్షపు నీరు చేరి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. అందుకని ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించి నిల్వ ఉన్న నీటిని పారబోయటం, పరిసరాలను శుభ్రం చేసుకోవడం జరగాలన్నారు. డ్రై డే కార్యక్రమాన్ని ప్రజలు స్వచ్ఛందంగా చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆశవర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలకు సూచించారు. జ్వరాలు నమోదవుతున్న ప్రాంతాల్లో జ్వరం సర్వే నిర్వహించి రక్త నమునాలు సేకరించి వ్యాధి లక్షణాలు కనుక్కోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. గ్రామంలో సరైన పారిశుధ్యం, డ్రైడే కార్యక్రమం సక్రమంగా నిర్వహించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విధులపై నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వైద్యాధికారిని ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించడంతో పాటు విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో పుస్తకాలు చదివించారు. ఆశ్రమ పాఠశాలలో వంటగది, సరుకులు పరిశీలించారు. విద్యార్థులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు చేసి సరుకు వచ్చిన ప్రతి సారి కమిటీ సభ్యుల సమక్షంలో తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఖిల్లాఘణపురం పీహెచ్‌సీని తనిఖీ చేశారు. సోలీపూర్ ఆశ వర్కర్లు విధులపై నిర్లక్ష్యం వహిస్తుండడంతో డాక్టర్ పద్మకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుధీర్‌రెడ్డి, వైద్యశాఖ ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్‌రెడ్డి, తాసీల్దార్ పాం డునాయక్, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

వనపర్తి టౌన్, ఆగస్టు 23 : మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు ఉపాధి అవకాశాలను కల్పించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. కలెక్టరేట్‌లో మహిళా శక్తిపై శుక్రవారం గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు స్వయం ఉపాధి కల్పించడంతోపాటు సేవా రంగంలో పనిచేసే విధంగా కొత్త వ్యాపారాలకు అవకాశాలు కల్పించాలని గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలో క్యాంటిన్ ఏర్పాటు, పిజ్జా హట్, మహిళలకు మోడ్రన్ జిమ్, స్పోర్ట్స్ షాప్, బ్యూటిపార్లర్ హబ్ వంటివి నెలకొల్పే విధంగా ఆసక్తిని కలిగించి అందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ ఇప్పించాలని సూచించారు. వనపర్తి పట్టణంలో మహిళా సాధికారతకు చాలా అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిణి ఉమాదేవి, డీపీఎం అరుణ, అదనపు డీఆర్డీవో భీమయ్య ఉన్నారు.

విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

పెద్దమందడి, ఆగస్టు 23 : గ్రామాల్లో అధికారులు సక్రమంగా పనులు చేయకుండా కథలు చెప్పకూడదని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని చిన్న మందడి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన డ్రై డే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామంలో డెంగీ పాజిటివ్ కేసు నమోదు కావడంతో పాజిటివ్ వచ్చిన అమ్మాయి ఇంటికి వెళ్లి వారితో మాట్లాడారు. వారి ఆరోగ్య

సోలీపూర్‌లో డ్రై డే కార్యక్రమంలో భాగంగా అధికారులతో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

వివరాలు సంబంధిత డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడ కూడా నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. విధులపై అధికారులు నిర్లక్ష్యం వ్యహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డెంగీ పాజిటివ్ వచ్చిన వారి ఇంటి సమీపంలోనే తోట్లలో నీరు నిల్వ ఉండడంతో కలెక్టర్ వాటిని పరిశీలించి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటివి కనిపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పంట నమోదు ప్రక్రియను వేగవంతంగా చేయాలి

గ్రామాల్లో రైతులు సాగుచేసిన పంటల నమోదు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం మండలంలోని పామిరెడ్డిపల్లిలో పంటల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని ఎకరాల పంటల నమోదు చేశారని ఏవో సైదులుయాదవ్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అక్కడికి వచ్చి న రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ చాలా మంది రైతులు రు ణమాఫీ పూర్తిగా కాలేదని ఇంకా గ్రామాల్లో చాలా మంది రై తులు మిగిలిపోయారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రానివారు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారికి దరఖాస్తు అందజేయాలని సూచించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఆయన పరిశీలించారు. కిచెన్ షెడ్ శిథిలావస్థలో ఉందని ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ కిచెన్ షెడ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సద్గుణ, ఇన్‌చార్జి తాసీల్దార్ చక్రపాణి, వైద్య శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్‌రెడ్డి, ఎంఈవో జయశంకర్‌గౌడ్, ఏఈవో మధు, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్, వైద్య సిబ్బంది, ఆశ, అంగన్‌వాడీ వర్కర్స్, వైద్య సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

• అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

మదనాపురం, ఆగస్టు 23: ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, గ్రామాల్లో విధిగా ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. మండలకేంద్రంతో పాటు దంతనూరు, అజ్జకొల్లు గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. అయా గ్రామాల్లో నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటి ఆవరణలో నిల్వనీరు ఉండకుండా చూసుకోవాలని సూచించారు. మురుగు కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లాలని అధికారులను ఆదేశించారు.

పట్టణ పారిశుధ్యంపై అదనపు కలెక్టర్ ఆగ్రహం

కొత్తకోట, ఆగస్టు 23 : కొత్తకోట పట్టణంలో శుక్రవారం నిర్వహిస్తున్న డ్రై డే సందర్భంగా 13,15 వార్డుల్లో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులతో కలిసి పాల్గొన్నారు. పట్టణంలో పారిశుధ్యంపై, రోడ్లపై మురుగు, చెత్తచెదారాన్ని చూసిన అదనపు కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ సూర్యకుమార్, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపై మురుగు పారడంతో దోమల బెడదతో డెంగీ, మలేరియా వంటి విష జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయని అధికారులు తీరుపై అసహనం వ్యక్తం చేశారు. పట్టణంలో 40వేల జనాభా ఉన్న కాలనీల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయడం లేదని పలువురు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో అక్కడే ఉన్న మున్సిపల్ కమిషనర్, సిబ్బందిని వివరణ కోరగా పొంతన లేని సమాధానం చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో మున్సిపల్ సిబ్బంది అధికారులు డైడేను తూతూ మంత్రంగా చేస్తున్నారని, ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించిన సందర్భాలు లేవని వివిధ

దంతనూరులో పర్యటిస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

పార్టీలకు చెందిన నాయకులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచాలని, రోడ్ల పై మురుగు చేరకుండా చర్యలు తీసుకోవాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని లేకపోతే చర్యలు తప్పవని మున్సిపల్ అధికారులను హెచ్చరించారు. ఆయన వెంట మున్సిపల్ ప్రత్యేకాధికారి స్వరణ్‌జీత్‌సింగ్, కమిషనర్ సూర్యకుమార్, పట్టణ వాసులు వేముల శ్రీనివాస్‌రెడ్డి, మిషేక్, సుభాష్, కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.

నిరసన తెలుపుతున్న ఉద్యోగ సంఘాల నాయకులు

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలంటూ నిరసన

గద్వాల, ఆగస్టు 23 :పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం అన్ని ఉద్యోగ-ఉపాధ్యాయ సంఘాల నాయకులు భోజన విరామ సమయంలో జీవో 28కు వ్యతిరేకంగా నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపడంతో పాటు జీవో ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో వారు నిరసన తెలియజేసీ ఏవో వీరభద్రప్పకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉద్యోగ-ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ వద్దు.. ఓపీఎస్ ముద్దు అంటూ ఒకటో సర్వీస్ ఒకటో పెన్షన్ వంటి నినాదాలు చేశారు. అనంతరం జీవో 28 ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు నాగార్జునగౌడ్, భీమన్న, విష్ణు, నాగరాజు, రమేశ్‌కుమార్, బుచ్చన్న, రఘు, లక్ష్మీనారాయణ, ఎల్లస్వామి, అర్చిత, వెంకటలక్ష్మి, రేణుక , సుధాకర్, శ్యాంసుందర్, తిమ్మప్ప, రవి పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

అమరచింత, ఆగస్టు 23: ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలిగించే సీపీఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు అగ్రిప్ప, నాయిని రాము డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని జెడ్పీ పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉపాధ్యాయులతో కలిసి భోజన విరామ సమయంలో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనురాధ, పరమేశ్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

ధరూర్ మండలంలో..

ధరూరు, ఆగస్టు 23 : సీపీఎస్ వ్యతిరేకంగా మండలంలోని ఆయా గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు శుక్రవారం పాఠశాలల వద్ద ఫ్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. మండలంలోని మన్నాపురం గ్రామంలో పాఠశాల వద్ద టీచర్లు నిరసన చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మురళీధర్, ఉపాధ్యాయులు ప్రకాశ్, సునీత, అస్లాం, గజేంద్రగౌడ్ పాల్గొన్నారు.

పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలి

పాన్‌గల్, ఆగస్టు 23 : ఉపాధ్యాయుల పీఆర్‌సీని వెంటనే అమలుపర్చాలని తపస్ జిల్లా అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు శశివర్ధన్, వీరశేఖరాచారి, రమేశ్‌గౌడ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ ఫోన్ అప్పగింత

ఖిల్లాఘణపురం, ఆగస్టు 23 : సీఈఐఆర్ ద్వారా బాధితుడికి మొబైల్ ఫోన్ అప్పగించినట్లు ఎస్సై శ్రీహరి తెలిపారు. మండల కేంద్రానికి చెందిన రామస్వామి తన మొబైల్ పోవడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోయిన మొబైల్ ఫోన్‌ను సీఈఐఆర్ ద్వారా స్వాధీనం చేసుకొని బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

అండగా భరోసా కేంద్రం

గట్టు, ఆగస్టు 23 : బాధిత మహిళలు విద్య, ఆర్థికంగా ఎదిగేందుకు భరోసా కేంద్రం అండగా నిలుస్తుందని ఎస్సై మల్లేశ్ స్పష్టంచేశారు. స్థానిక కస్తూర్బా పాఠశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థినులకు విద్య ప్రాముఖ్యత, మహిళల హక్కులు, మొబైల్స్ వినియోగం, బాల్య వివాహాల వల్ల జరిగే నష్టం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భరోసా కేంద్రం కోఆర్డినేటర్ శివాని, కేజీబీవీ ఎస్‌వో గుంటి గోపిలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలకు చెదలు

అమరచింత, ఆగస్టు 23 : తెలంగాణ ఆడపడుచులు బతుకమ్మ పండుగకు కొత్త దుస్తులు ధరించి ఘనంగా నిర్వహించుకోవాలని మాజీ సీఎం కేసీఆర్ అందజేసిన బతుకమ్మ చీరలను మున్సిపాలిటీ, మెప్మా అధికారులకు మహిళలకు అందజేయడంలో విఫలం కావడంతో మున్సిపల్ కార్యాలయంలోని స్టోరేజ్ రూంలో బతుకమ్మ చీరలకు చెదలు పట్టి ప్రజాధనం వృథా అవుతున్నది. గతేడాది మున్సిపల్ పరిధిలోని ఆడపడుచులకు గత ప్రభుత్వం బతుకమ్మ చీరలను పంపిణీ చేయగా క్షేత్రస్థాయిలో మహిళలకు అందజే యకపోవడంతో దాదాపు ఐదువేలకు పైగా ఉన్న మిగిలిపోయిన బతుకమ్మ చీరలకు చెదలు పడుతున్నాయి. కలెక్టర్ స్పందించి చెదలు పడుతున్న చీరలను ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

అమరచింత మున్సిపల్ కార్యాలయంలో వృథాగా మిగిలిపోయిన బతుకమ్మ చీరలు

ప్రిన్సిపాల్‌గా భాగ్యవర్ధన్‌రెడ్డి

ఆత్మకూరు, ఆగస్టు 23: ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా భాగ్యవర్ధన్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల లెక్చరర్లు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు విశ్వేశ్వర్, కురుమూర్తి, రాఘవేందర్‌రావు, జమ్మన్న, సునీల్‌కుమార్, రాఘవేందర్, లతమ్మ, చైతన్యరాణి, పావని పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు వితరణ

గట్టు, ఆగస్టు 23 : మండలంలోని ఎల్లందొడ్డి పాఠశాలలో పనిచేసి ప్రమోషన్‌పై గట్టు జెడ్పీహైస్కూల్‌కు బదిలీ అయిన ఉపాధ్యాయుడు రాముడు ఎల్లందొడ్డి పాఠశాల విద్యార్థులకు రూ.24వేల విలువ చేసే బ్యాగులను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీఆర్‌పీలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

. ఉద్యోగుల నిరసన

ఉండవెల్లి, ఆగస్టు 23 : మండలంలోని అలంపూర్ చౌరస్తాలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు పాతపెన్షన్ విధానాన్ని ఆమలు చేయాలని నల్లబ్యాడ్జీలు ధరించి శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీఎస్‌సీపీఎస్ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

చిక్కుడీడని చిన్నోనిపల్లి

గట్టు, ఆగస్టు 23 : చిన్నోనిపల్లి గ్రామం అంచువరకు వరద రావడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. కాగా సంబంధిత కాంట్రాక్టర్ వరద నీటిని బయటకు పంపించడానికి కాల్వ తీయడానికి పనులు ప్రారంభించగా స్థానికులు అడ్డుకున్నారు. పునరావాస కేంద్రంలో వసతులు కల్పించాకే మిగతా పనులు చేయాలని డిమాండ్ చేశారు

సీజనల్ వ్యాధులపై జాగ్రత్త వహించాలి

• జిల్లా నోడల్ అధికారి వంశీకృష్ణ

చిన్నంబావి, ఆగస్టు 23 : సీజనల్ వ్యాధులపై జాగ్రత్త వహించాలని జిల్లా నోడల్ అధికారి వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని అమ్మపల్లి గ్రామంలో నిర్వహించిన డ్రై డే కార్యక్రమంలో భాగంగా డెంగీ పాజిటివ్ కేసును పరీక్షించి తగిన జాగ్రత్తలను సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి , అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎం, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిల్వ నీరు ఉండకుండా జాగ్రత్తలు అవసరం

పెబ్బేరు, ఆగస్టు 23 : నిల్వ నీటిలో దోమలు వృద్ధి చెంది వ్యాధులు వ్యాపిస్తాయని పెబ్బేరు మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ అన్నారు. శుక్రవారం డ్రైడే సందర్భంగా పట్టణంలో ఆమె పర్యటించి నిల్వ నీటిని పారబోయించారు. ఈ సందర్భంగా అంబేద్కర్‌నగర్‌లో ప్రజలకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, మేనేజర్ గణేశ్‌బాబు, ఏఈ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కీటకజనిత వ్యాధులపై అవగాహన

గోపాల్‌పేట, ఆగస్టు 23: మండలంలోని అనంతపురంలో డాక్టర్ శివలీల ఆధ్వర్యంలో శుక్రవారం కీటకజనిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సీహెచ్‌వో శ్రీనివాస్, మధుబాబ